క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(వీ) చలివాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం తెల్ల వారుజామున స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివ రాల ప్రకారం.. మండలంలోని రామకిష్టాపూ ర్(వి) గ్రామానికి చెందిన చెక్క కుమార్, పిట్టల రాజేశ్ రెండు ట్రాక్టర్లతో ఇసుకను చలివాగు నుంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేశారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొండచిలువ కలకలం

రేగొండ: మండలంలోని గడిపల్లిలో గురు వారం కొండచిలువ కలకలం సృష్టించింది. గడిపల్లికి చెందిన దోపతి రాజు ఇంటి ఆవర ణలోకి గురువారం ఉదయం కొండచిలువ కనిపించడంతో కుటుంబసభ్యులు భయాం దోళనకు గురయ్యారు. చెట్ల పొదల నుంచి నివాస ప్రాంతాలకు వచ్చిన కొండచిలువ స్థానికులపై దాడి చేసేందుకు యత్నించడంతో తప్పనిసరి పరిస్థితిలో కొండ చిలువను కొట్టి చంపినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు గ్రామంలో పేరుకు పోయిన చెట్లను తొలగిం చాలని వారు కోరారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి



కుమారస్వామి (ఫైల్)

రేగొండ: పరుగుల మందు తాగి చికిత్స పొందుతున్న రైతు మృతి చెందిన సంఘ టన మండలంలోని రూపిరె డ్డిపల్లిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంచగిరి కుమారస్వామి (35) తనకున్న నాలుగు ఎక రాలలో పంట సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో సాగు చేసిన పంటలో దిగుబడులు రాకపోవ డంతో, పంట సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలనే మనోవేదనతో ఈ నెల 15న చేను వద్ద పరుగుల మందు తాగాడు. గమనిం చిన కు టుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పర కాలలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతు గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య మానస, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



చిట్యాల: భార్య చెప్పకుం డా ఇంటి నుంచి వెళ్లిపో యిందని మనస్థాపంతో మనీష్ విశ్వకర్మ(27) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘ టన మండలంలోని చల్లగరిగ గ్రామంలో గురు వారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మనీష్ విశ్వకర్మ కుటుంబంతో కలిసి మండ లంలోని చల్లగరిగ గ్రామంలో చిరు వ్యాపారిగా పానీపూరీ బండి పెట్టి జీవనాన్ని కొనసాగిస్తుం డేవాడు. గత సంవత్సరం అక్టోబర్‌లో ఉత్తరప్ర దేశ్‌కు చెందిన చాందినితో వివాహం అయింది. ఈ క్రమంలో పదిహేను రోజుల క్రితం చాం దిని ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. అప్పటి నుంచి మనస్థాపం చెందుతున్న మనీష్ బుధవారం రాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృ తి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి రాజ్ కుమార్ విశ్వకర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసునట్లు ఎస్సై శ్రావన్ కుమార్ తెలిపారు.

రోడ్డుపైనే వారసంత

- 13 సంవత్సరాలుగా నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



టేకుమట్లలో రోడ్డుపై కొనసాగుతున్న వారసంత(ఫైల్)

టేకుమట్ల: వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి పథం లో కొనసాగుతున్న టేకుమట్ల మండలంగా ఏర్పడి న అనంతరం మరింత అభివృద్ధి చెందింది. మండ లంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా వ్యాపార నిమిత్తం మండల ప్రజలతో పాటు చిట్యాల, మొగు ళ్లపల్లి వారు సైతం మండల కేంద్రానికి నిత్యం వ స్తూ వ్యాపార లావాదేవీలు నిర్వహించుకుంటారు. 13 సంవత్సరాల నుంచి మండల కేంద్రంలో ప్రతీ బుధవారం వారసంతను గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. కాగా, ఈ వార సంత ప్రధాన రోడ్డుపైన్నే (చౌరస్తా) నిర్వహించడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ రోజుల్లోనే నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రం వార సంత రోజున జనాలతో కిక్కిరిసిపో తోంది. రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు సంత నిర్వహించడం వల్ల రోడ్డు మొత్తం ఇరుకుగా మారుతోంది. సంత సమయంలో పిల్లలు, వృద్ధు లు, మహిళలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంతను ప్రధాన రోడ్డుపై కాకుండా ప్రత్యేక స్థలంలో ఏర్పాటు చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రతీ వారం సంతకు వస్తా..



నిత్యావసర సరుకుల కోసం ప్రతీ వారం సంతకు వస్తుంటాను. సాయంత్రం వేళలో రోడ్డుపై జనాలతో ఇబ్బందిగా ఉంటుంది. సంతను ప్రత్యేక స్థలంలో ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఉం డదు. అందుకు అధికారులు, సంత కాంట్రాక్టర్ స్పందించి సంతకు వచ్చే వారికి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలి.

\- దొమ్మటి రవీందర్, కుందనపల్లి

ఇబ్బంది పడుతున్నాం..



రోజువారి కంటే సంత రోజున కూరగాయల వ్యాపారం సంతృప్తిగా ఉంటుంది. కానీ సంత రోజు చౌరస్తాలో ఎక్కువ జనాలతో కిక్కిరిసి పోవడంతో వాహనాల రాకపో కలకు ఇబ్బంది పడుతున్నాం. వాహనాలకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తే ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉంటుం ది. రోడ్డుపై సంత నిర్వహించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

\- తిప్పరవేని బాలు, కూరగాయల వ్యాపారి టేకుమట్ల

వంతెన నిర్మాణంపై నిర్లక్ష్యం

- మారెపెల్లి మల్లేశ్



నినాదాలు చేస్తున్న వంతెన సాధన కమిటీ సభ్యులు

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి–ఓడేడ్ వంతెన నిర్మాణంపై పాలకులు, అధికారులు పూర్తిగా నిర్ల క్ష్యం వహించడంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గర్మిళ్లప ల్లి–ఓడేడ్ వంతెన నిర్మాణంపై అధికారులు, పాలకు లు కృషి చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాడేం దుకు ప్రత్యేక కమిటీని నియమించినట్లు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో నిత్యం నిరసన కార్యక్రమా లను చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం వంతెన నిర్మాణ సాధన కమిటీ ఎన్నుకొని వివరాలను వెల్లడించారు. గౌరవ అధ్యక్షుడిగా పొన్నం భిక్షపతిగౌడ్, కన్వీనర్ మారెపెల్లి మల్లేశ్, కో కన్వీనర్ ఎల్కటి రాజయ్య, రేనుకుంట్ల శంకర్, అంబాల అనిల్, ఆర కొండ రాజయ్య, రాజు, దేవేందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

నేడు భగత్‌సింగ్ కాలనీ ఆవిర్భావ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని 280 సర్వే నంబర్‌లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ కాలనీలో నేడు(శుక్రవారం) కాలనీ రెండవ ఆవిర్భావ వేడుక లు నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు సోత్కు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదలు సుమారు 1500వందల మంది గుడిసెలు వేసుకొని నివసిస్తు న్నట్లు తెలిపారు. కాలనీలో నిర్వహించే ఆవిర్భావ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే గం డ్ర సత్యనారయణరావు, సీపీఐ రాష్ట్ర సహాయకార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు హాజరుకానున్నట్లు తెలి పారు. ఈ సమావేశానికి కాలనీవాసులు, పట్టణ ప్రజలు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయ కులు సతీష్, జోసెఫ్, శ్రీకాంత్, తిరుపతి, రవి, సిం హాద్రి, రమేష్‌లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడలు ప్రారంభిస్తున్న ప్రకాశ్‌రెడ్డి

కాళేశ్వరం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుం దని రాష్ట్ర ట్రేడ్‌కార్పోరేషన్ చైర్మన్ ఐతప్రకాశ్‌రెడ్డి అన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ కాన్సెప్ట్‌స్కూల్‌లో వార్షిక క్రీడా ఉత్స వాలను ఐతప్రకాశ్‌రెడ్డి గురువారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వాని కలిస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుప తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరుణ, కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీ సీ సుధాకర్, విద్యాధికారి ప్రకాశ్, ట్రైయినీ ఎస్సై అమూల్య, పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు అమరిస్తే చర్యలు

- సీఐ బండారి కుమార్



వెంకటాపురం(కె): అవగాహన కల్పిస్తున్న సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ సూచించారు. మండలంలోని శాంతినగర్ గ్రామంలో గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల తో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామస్తులు అటవీ జంతువుల వేటకు వెళ్లకూడదని, ఉచ్చులు, విద్యుత్ తీగలు అ మర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: పంట పొలాల్లో, అడవుల్లో కరెం ట్ తీగలు అమర్చి మనుషులకు ప్రమాదాలు కలి గిస్తే కఠిన చర్యలు తప్పవని పస్రా ఎస్సై అచ్చ కమ లాకర్ అన్నారు. మండల పరిధిలోని బుస్సాపూర్, దుంపెల్లిగూడెం గ్రామంలోని ప్రజలకు అవగాహన సమావేశాన్ని గురువారం ఎస్సై కమలాకర్ ఆధ్వర్య ంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కమ లాకర్ మాట్లాడుతూ.. కొందరు వారి పంట పొలా లకు రక్షణకోసం, మరికొంత మంది వన్యప్రాణుల ను వేటాడడం కోసం కరెంట్ తీగలు, ఉచ్చులు అ మరుస్తున్నారని అన్నారు. దీంతో మనుషుల ప్రా ణాలు పోయే ప్రమాదం ఉందని, గతంలో పస్రా ప రిధిలో ఇటువంటి ఘటనలు జరిగినట్లు తెలిపారు.

వాజేడు: అడవి జంతువుల కోసం విద్యుత్ వైర్లను అమరిస్తే చట్ట పరంగా కఠిన చర్యలను తీసుకుం టామని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని భువనపల్లి గ్రామం లో గురువారం గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. అడవి జంతువును వేటాడేందుకు, పంట చేలను కాపాడుకునే ఉద్దేశ్యంతో గాని విద్యుత్ వైర్లు అమర్చవద్దన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- బీఆర్ఎస్ నాయకుడు చిన్నికృష్ణ



మాట్లాడుతున్న చిన్నికృష్ణ

కన్నాయిగూడెం: ప్రభుత్వం మాయమాటలు చెప్పి రైతులను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరపిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కావిరి చిన్నకృష్ణ అన్నారు. గురువారం గ్రామ శాఖ అధ్యక్షుడు సునార్కని సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు గందరగోళం ఉందన్నారు. బుట్టాయిగూ డెంలో ఇందిరమ్మ ఇల్లు రాదనే ఆవేదనతో అధికారులను నిలదీసిన రైతు కుమ్మరి నాగేశ్వర్ రావు ఆవేశంతో ముందు పురుగుల మందు తాగాడని ఆవేదన వ్యక్తం చేశారు. దినికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. కార్యక్ర మంలో కావిరి పోషయ్య, రాజబాబు, సత్యం, రాజబాబు, సత్యం, రవీందర్, నర్సింహారావు, నాగార్జున్, శ్రీనువాస్ తితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు



రేగొండ: అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు



చిట్యాల: నవాబుపేటలో..



కాళేశ్వరం: సూరారంలో..

చిట్యాల: మండలంలోని చింతకుంటరామయ్యప ల్లి, గోపాలపూర్, గుంటూరుపల్లి, వెంచరామి, నవాబుపేట గ్రామాల్లో గ్రామల సభలు ఆయా స్పెషల్ ఆఫీసర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా నవాబుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో అర్హులైన వారికి కాకుండా అనర్హులకు లిస్ట్‌లో పేర్లు వచ్చాని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సంబంధిత అధికారులు లబ్ధిదాల రుతో మాట్లాడుతూ.. ఎవరికైతే లిస్ట్‌లో పేరు రాలే దో వారు మళ్లీ అప్‌లై చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశొపెట్టిన సంక్షేమ పథకాలు నిరంతరం కొసాగుతాయని తెలిపారు. ఎవరు అం దోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. గ్రామసభ వద్ద గొడవ జరుతుందనే సమాచారం తెలుసుకున్న ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి లబ్ధిదారులను శాంతింపజేశారు. అనంతరం గొడవ సద్దు మణిగింది.

రేగొండ: నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం అధికారులు చేపట్టిన గ్రామ సభల్లో నిరసనలు, ఆందోళనలు ఎదుర య్యాయి. ప్రభుత్వం చేపట్టిన సర్వేల్లో లబ్ధిదారుల పేర్లను అధికారులు ప్రకటించడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. అసలు అర్హులను గుర్తించకుం డా ఇష్టారీతిన పేర్లు ఎలా నమోదు చేస్తారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. రేగొండ మండలంలోని కొత్తప ల్లి, రంగయ్యపల్లి, పెద్దంపల్లి, కొడవటంచ, పొన గండ్ల, లింగాల కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నా పూర్, కొనరావుపేట, గాంధీనగర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. పెద్దంపల్లిలో ఆత్మీయ భరోసాలో పేర్లు ఎందుకు లేవని, ఏ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేశారని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. పొనగండ్లలో ఇం దిరమ్మ ఇళ్ల సర్వే సక్రమంగా చేయలేదని, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎందుకు పేర్లు రాలేదంటు బాధితులు అధికారులను నిల దీశారు. మరికొందరు ఉపాధిహామీ పనికి 20 రోజులు వెళ్లి, గుంట భూమి లేకున్నా తమ పేర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం సూరారం గ్రామసభలో అర్హులకు కాకుండా అనర్హులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేశారని ఆందోళన చేపట్టారు. అధికారులను నిలదీశారు. రేషన్‌కార్డు లకు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులు కాకుండా అనర్హులను మంజూచేశారని గందరగోళ పరిస్థితు లు నెలకొన్నాయి. ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేని పరిస్థితులు నెల కొనడంలో ఉద్రిక్తత వాతావరణ కనిపించింది.

విద్యార్థిని ప్రతిభ



బహుమతి అందుకుంటున్న వైష్ణవి

టేకుమట్ల: ఇంగ్లీష్ లాంగ్వేజ్ జిల్లా టీచర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ జిల్లా స్థాయి వకృత్వ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన ఉ న్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి ఉత్తమ ప్రతిభ కన బర్చి తృతీయ స్థానంలో నిలిచినట్లు మండల విద్యా ధికారి సుధాకర్, ఆంగ్ల ఉపాధ్యాయురాలు అనిత తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని అభినందించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడుల్లో పాల్గొన్న అధికారులు

కాటారం: మహాముత్తారం మండలంలోని తండా ల్లో అక్రమంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరా లపై గురువారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, డిప్యూటీ కమీమీషనర్ అంజన్‌రావు, భూపాల పల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించినట్లు కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య తెలిపారు. దాడుల్లో 12 లీటర్ల గుడుంబా, 40 కిలోల చక్కెర, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనపర్చుకొని 900 లీటర్ల చక్కెర పానకం, తయారీ సామగ్రి ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారీకి పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, కానిస్టేబుళ్లు వెంకట్‌రాజు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై సందీప్ కుమార్

రేగొండ: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ కుమార్ విద్యార్థు లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయా ణల్లో పాటించాల్సిన మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సం దానీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం

వాజేడు: ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలమని ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో గురువారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యా నికి బలం ఎన్నికలని ప్రజాప్రతినిధులను ఎన్నిక విధానంలో ఎన్నుకుంటారన్నారు. మాక్ పోలింగ్ లో విద్యార్థులకు నోటిఫికేషన్ విడుదల, నామినే షన్ ప్రక్రియ, నామినేషన్ ఉప సంహరణ, పోలిం గ్, ఎన్నికల ఫలితాలపై వివరించారు. ఈ కార్యక్ర మంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు స్వరూప్ సింగ్, మల్లయ్య, ఆనంద్, రవి, శ్రీకాంత్, కుమార్ బాబు, ప్రభాకర్, రాజేష్, వశ్య, అమ్మాజి రాణి తదితరులు ఉన్నారు.

పేద ప్రజలపై ఆర్థిక భారం

ఏటూరునాగారం: పేద, మధ్య తరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భారం మోపుతోందని సీపీ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.దావూద్, మండల కార్యదర్శి చిటమట రమేశ్ అన్నారు. గురు వారం మండల కేంద్రంలో సీపీఎం నాల్గొవ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈనెల 25 నుం చి 28 వరకు సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు సం గారెడ్డి పట్టణంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభల్లో పేదలు, రైతులు, కూలీలు. అసంఘటిత కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిం చి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగు తుందని పేర్కొన్నారు.మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, బాలోజు రమేశ్ ఉన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

ఏటూరునాగారం: మండలంలోని సాయిబాబా ఆలయంలో హైదరాబాద్ శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి శిబిరం నిర్వ హించారు. ఈ శిబిరాన్ని ఎస్సై తాజొదీ న్ ప్రారంభించి మాట్లాడారు. ఉచిత కంటి వైద్య శిబిరంతో పేద ప్రజలకు లబ్ధి జరుగుతుందన్నారు. అనంతరం ప్రజలకు ఉచితంగా పెండ్యాల అకాశ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, నర్సింహచారి, వెంకట్రావు, శంకర్ ఐ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



రేగొండ: పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గండ్ర



టేకుమట్ల: పరామర్శిస్తున్న చంద్రమౌళి



చిట్యాల: పరామర్శిస్తున్న గొర్రె సాగర్

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెం దిన బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు సంగి రవి తండ్రి సంగి రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి గురువారం పరామర్శించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యద ర్శి మారెపెల్లి మల్లేశ్, ఏవైఎస్, ఎమ్మార్పీఎస్ నాయ కులు కన్నూరి సారయ్య, మంద తిరుపతి, రేనుకుం ట్ల శంకర్, ఇల్లందుల శంకర్, అంబాల సారయ్య, మచ్చ శ్రీకాంత్, రాజయ్య, భిక్షపతి, తదితరులు ఉన్నారు.

రేగొండ: మండలంలోని కొత్తపల్లి (బి) గ్రామానికి చెందిన ఆకుల కొమురయ్య ఇటీవల మృతి చెం దాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురు వారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరా మర్శించారు. ఆయన వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు పున్నం రవి, నర్సయ్య, రామారావు, రమేశ్, లింగమూర్తి, తిరుపతి, రవీందర్ ఉన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలోని ఇంధిరానగర్‌కు చెందిన రేణుకుంట్ల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్(టీఎస్) రాష్ట్ర అధ్య క్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ గురువారం పరామర్శించారు. ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యు లు యాకయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ కన్నా, భూపాలపల్లి జిల్లా అధ్య క్షుడు రాజయ్య, నాయకులు సతీశ్, శ్రీనివాస్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నీరటి రాధమ్మ, మండల కేంద్రానికి చెం దిన మూసాపూరి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. దింతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీ సీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ గురువారం పరామర్శించారు. పిట్ట సురేష్, చేరాల సదానందం, నవీన్, ప్రశాంత్, పేరు మాండ్ల రవీందర్‌గౌడ్, బైరం భద్రయ్య, చిలుముల రమణాచారి, కిరణ్, తదితరులు ఉన్నారు.

ఆర్థికం సాయం

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన భిక్ష పతి తండ్రి ఒర్సు రాయమల్లు ఇటీవల మృతి చెం దాడు. దీంతో భిక్షపతి చిన్నానాటి మిత్రులు దుగ్యాల రమేశ్, చెక్క రమేశ్, పప్పు సుమన్, మట్టి వాడ కుమార్, మోత్కురి విజయ్‌లు కలిసి రూ.రెం డు వేలు ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు.